
# పలాయితుడు

–ఎం.టి.వాసుదేవనాయర్
అనువాదం: పసుపులేటి గీత




తలుపు నెమ్మదిగా తెరచుకుంది. మసక వెలుతురులో ఎవరిదో ఆకారం అస్పష్టంగా... ఎవరోగానీ సరీగ్గా కనిపించడం లేదు. తలుపు తెరచుకోవడం తోటే ఆ వొచ్చిన మనిషి ముఖం మీద వెలుగు పడింది. ముఖం చిట్లించి అతను ఒక్క క్షణం వెనక్కి వంగినట్టనిపించింది. ఆశ్చర్యంతో, అతనికి తన గొంతే కొంచెం అపరిచయంగా వినిపించింది. "ఎవరూ... అణియన్?"

అణియన్ ముఖం మీద ఇబ్బందిగా కదలాడిన హాసరేఖ తృటిలో మెరిసి మాయమైంది. అతని గొంతు గాజుకుప్పె పగిలినట్టు వొణికింది, "రాజెట్టన్... నన్ను గుర్తుపట్టలేదా?" రాజెట్టన్ ఆశ్చర్యం నుంచి ఇంకా తేరుకోనేలేదు. అయినా, 'రా లోపలికి రా' అంటూ పిలిచాడు. ఎక్కడో నూతిలోంచి, వొస్తున్నట్టుగా బలహీనంగా వుందతని స్వరం.

అణియన్ బెరుగ్గానే లోపల అడుగుపెట్టాడు. విశాలమైన గది మధ్య ఆశ్చర్యంతో అతను క్షణకాలంపాటు అలా నిలుచుండిపోయాడు. అతని కళ్ళు నీలిచారల ఎర్ర తివాసీ మీంచి సోఫా మీదికి, అటు నుంచి రాధాకృష్ణుల చలువరాతి బొమ్మ మీదికి వడివడిగా కదలడాన్ని రాజెట్టన్ గమనించాడు. అతను నేను కుర్చీని ముందుకు లాగి, "అణియన్, కూర్చో" అంటూ తను మరో కుర్చీలో కూర్చున్నాడు. కానీ అణియన్ ఈ లోకంలో లేనివాడిలా ఉలకనూ లేదు, పలుకనూ లేదు. "అణియన్, నిన్నే... కాస్త అలా కూర్చో" రాజెట్టన్ ఇలా చెప్పడం ఇది మూడోసారి. ఇప్పటికి వినిపించిందల్లే వుంది. అణియన్ బెరుకు బెరుకుగానే ఒదిగి కూర్చున్నాడు. రాజెట్టన్ ఏదో మాట్లాడాలని నోరు తెరచినవాడల్లా ఏం మాట్లాడాలో తోచక ఊరకుండిపోయాడు. సంభాషణ ఎలా మొదలుపెట్టాలో అర్థంకాలేదతడికి. కాసేపటికి ఎలాగోలా గొంతు పెగుల్చుకుని 'నువూరు నుంచే వొస్తున్నావా?" అని అడిగాడు. "నువ్వక్కడే వుంటున్నావా?" ఇది రెండో ప్రశ్న. రెంటికీ ఒకటే సమాధానం "అవును."

రాజెట్టన్‌కు అడగాలనే వుంది... అణియన్ ఏం చేస్తున్నాడో తెలుసుకోవాలని ఉబలాటంగానే వుంది. కానీ, అంతలోనే ఏదో భయం గొంతుకడ్డుపడింది. తివాసీ మీది బొమ్మల్ని చూస్తూ తల దించుకుని కూర్చుని వున్న అణియన్‌ని ఒక్కసారి తేరిపార చూశాడతను. తొమ్మిదేళ్ళ తరువాత అతణ్ణి చూడ్డం ఇదే మొదటిసారి. కాలం మనిషిలో ఎంత మార్పు తెస్తుందీ? అణియన్ బక్కచిక్కిపోయాడు, చర్మం ముడుతలుబారిపోయింది. అతను తెల్లచొక్కా వేసుకున్నాడు. అయినా అది కావిరంగుకు మారిపోయి వుంది. మాసిన గడ్డంతో పీక్కుపోయిన అతని ముఖం చూస్తుంటే అతనికి ముప్పై రెండేళ్ళంటే ఎవరైనా నమ్ముతారా? అకాల వృద్ధాప్యం! కాలం మిగిల్చిన గుర్తులతో కమిలిన యవ్వనం. భగవంతుడా, ఎలాంటివాడు ఎలా అయిపోయాడు, అదీ తొమ్మిదేళ్ళలోపు! అణియన్ ఇదివరకు ఎలా వుండేవాడనీ! రాజెట్టన్ జ్ఞాపకాల్లో తొమ్మిదేళ్ళ క్రితంనాటి అణియన్ యవ్వనపు నిగారింపుతో మెరిసిపోయే నవయువకుడు. అణియన్ వుంగరాల జుత్తు చూసి చిన్నతనంలో తాను ఎన్నిసార్లు కుళ్ళుకునేవాడో?! రాజెట్టన్ జుట్టు చాలా పలచగా వుండేది. ఏదీ, ఇప్పుడేదీ. తుమ్మెద రెక్కల్లాంటి ఆ నల్లని వుంగరాల జుట్టు ఏదీ, అంతా రాలిపోయినట్టుంది. రాజెట్టన్‌కు మనసంతా చేదుగా అయిపోయింది. ఎదురుగా అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకున్నాడు రాజెట్టన్. చిన్నప్పుడు బక్కపలుచగా వున్న తన దేహం గోనెసంచిలో మాంసాన్ని కూరినట్టు ఎంతలా ఊరిపోయింది. నుదుటి మీద పచ్చగా నరాలు కనిపిస్తున్నాయి. ఎంత లావెక్కినా రాజెట్టన్ అంత ముసలివాడుగా మటుకు కనిపించడం లేదు. రాజెట్టన్ కన్నా అణియన్ ఐదేళ్ళు చిన్నవాడు కూడాను.

"భాగీ" రాజెట్టన్ కొంచెం బిగ్గరగా పిలిచాడు. చిరిగిన లాగూతో మసిబారిన ముఖంతో పనిపిల్లాడు కామోసు, వొచ్చాడు.

"అమ్మగోరు ఎప్పుడో నిద్దరపోవారండి. ఒంట్లో బాలేదంట..."

"సరే, మా యిద్దరికీ భోజనం సిద్ధం చెయ్యి"

"అహ... నాకేమీ వొద్దు" అణియన్ కంగారుగా వారించాడు.

"ఇబ్బందేం లేదు. అంతా తయారుగానే వుంటుంది", అన్నాడు రాజెట్టన్.

"అహ... అలాగని కాదు. ఈ మధ్య నేను రాత్రిళ్ళు భోంచేయడం మానుకున్నాను. గ్యాస్ట్రిక్ అల్సర్ వల్ల". రాజెట్టన్‌కు గుర్తొచ్చింది – చిన్నప్పుడు తిండిలో అణియన్‌ను ఓడించేవాళ్ళే లేరు. ఒకసారి, ఓనం పండుగప్పుడు పందెం కాసి 27 అరటి పళ్ళను ఒక్క దెబ్బన లాగించాడు.

"అయితే కాఫీ, రొట్టె తీసుకో" అణియన్ మౌనంగా వుండడం చూసి, రాజెట్టన్ పనిపిల్లవాడిని కాఫీ కోసం పంపాడు.

"ఇప్పుడావిణ్ణి ఇబ్బంది పెట్టకు..." మనసులో అనుకున్న మాటని పైకి గొణిగాడు అణియన్. కానీ అంతలోనే వాక్యాన్ని తుంచేస్తూ హఠాత్తుగా అడిగాడు "నీ కెంతమంది పిల్లలు?"

"ఇద్దరాడపిల్లలు, పెందరాడే నిద్రపోయినట్టున్నారు" అణియన్‌ను గురించి తెలుసుకోవాలని ఆత్రంగా వుంది రాజెట్టన్‌కు. ఏదైనా ఉద్యోగం చేస్తున్నాడా? పెళ్ళయిందా? పిల్లలున్నారా? ఇంకా ఇలాంటివే ఎన్నో ప్రశ్నలు అడగాలని వుందతనికి. తొమ్మిదేళ్ళ క్రితం కనుమరుగయ్యాడు అణియన్. అప్పట్నుంచీ అతణ్ణి గురించి ఎలాంటి కబురూ లేదు. అమ్మ చనిపోయినప్పుడు వస్తాడేమో అనుకొన్నాడు రాజెట్టన్. వస్తాడేమోనని భయపడ్డాడు కూడా. కానీ అణియన్ రాలేదు. "ఎక్కడ తిరుగుతున్నాడో ఏమో, గాలివెధవ, తల్లి ఛస్తే చూట్టానిక్కూడా రాలేదు..." అంటూ ఊళ్ళోవాళ్ళు తిట్టుకున్నారు.

కాలం బరువుగా కదులుతోంది. ఓరకంట అణియన్ను గమనిస్తూనే "ఇంతకాలం, నీ గురించి కబురే లేదు" అన్నాడు రాజెట్టన్.

అణియన్ తల పంకించాడు. "ఒకళ్ళకొకళ్ళం ఎంత అపరిచయస్తుల్లా మారిపోయేం" అనుకుంటూ రాజెట్టన్ లోలోపల ఆశ్చర్యపోతున్నాడు. చిన్నతనంలో అణియన్ తనకు ఓ తమ్ముళ్ళా కాక ఓ స్నేహితుల్లా వుండేవాడు. కంసాలి ఇంటి ముందు గోళీలాడుకునేవాళ్ళు వాళ్ళిద్దరూ. అమ్మ కళ్ళుగప్పి డబ్బు కాజేసి తితాచుమ్మా అంగట్లో 'అరిమురుక్కు' కొనుక్కు తినేవాళ్ళు. ఒకవేళ అమ్మ కనిపెట్టిందా ఇద్దరూ కలిసే తన్నులు తినేవాళ్ళు. కొండలెక్కి, గుట్టలెక్కి రాళ్ళు గాల్లోకి విసిరేసి ఆడుకునేవాళ్ళు. మామిడి తోటల్లో గెంతేవాళ్ళు. బడికి ఒక్కటిగానే కలిసి వెళ్ళేవాళ్ళు. ఐదేళ్ళు చిన్నవాడైనా అధికారం అణియన్‌దే. అతని ఆజ్ఞల్ని రాజెట్టన్ పాటించాల్సిందే. అణియన్ బాగా బలిష్టంగా వుండేవాడు. అన్ని ఆటల్లోనూ అణియన్ గెలిచేవాడు. రెండో క్లాసులోనూ, నాలుగో క్లాసులోనూ రాజెట్టన్ తప్పి కూర్చుంటే అణియన్ అన్ని క్లాసుల్లోనూ ఫస్టున పాసవుతూ అన్నయ్యకు క్లాస్‌మేట్ అయ్యాడు. అమ్మ ఎప్పుడూ తిట్టేది, "అణియన్ను చూసి తెలివితెచ్చుకో..." అనేది. అయినా రాజెట్టన్ అణియన్‌ను చూసి ఎప్పుడూ అసూయపడేవాడు కాదు. అతనికి అన్నింటా తమ్ముని సాయం వుండేది. మెరుస్తున్న పళ్ళెరంలో పొగలు కక్కుతున్న కాఫీ కప్పుల్ని తెచ్చాడు పనిపిల్లాడు. పళ్ళెరాన్ని టేబుల్ మీద వుంచి, దాని మీదున్న న్యూస్ పేపర్లని మడిచి టేబుల్ డ్రాలో తోశాడు వాడు. అప్పుడు చూశాడు రాజెట్టన్, అణియన్ కళ్ళు గ్లాస్ టేబుల్ మీది ఫోటోకి అతుక్కుపోయి వున్నాయి. కన్నార్పకుండా అతను ఆ ఫోటోనే చూస్తున్నాడు. పనిపిల్లాడేమో ఫోటోకి అడ్డంగా కాఫీ కప్పులుంచాడు. వాడు టేబుల్‌ను అణియన్‌కు దగ్గరగా జరిపాడు. అణియన్ కప్పందుకున్నాడు. ఇప్పుడిహ మళ్ళీ ఫోటో స్పష్టంగా కనిపిస్తోంది. రాజెట్టన్ అది గమనించనట్టు నటించాడు. "వొద్దు జ్ఞాపకాల్ని ముసురుకోనీయొద్దు" రాజెట్టన్ తనకు తాను జాగ్రత్త చెప్పకున్నాడు. తోటలో మందారం చెట్ల వెనుక దోబూచులాడుతున్న మిణుగుర్లు కనిపిస్తున్నాయి. దూరంగా రోడ్డు అస్పష్టంగా కనిపిస్తోంది. పడగ్గదిలోని రేడియోలోంచి వేణువాద మొకటి మంద్రంగా తేలివచ్చి గాలిలో కలుస్తోంది. రాజెట్టన్‌కది వినిపిస్తోంది. "భాగీ నిద్రపోయి వుండదు. తనను పిలవనా, మానవా?" అని ఆలోచిస్తున్నాడతను. మళ్ళీ అతను అణియన్ కేసి చూశాడు. ఎలాంటి మార్పూ లేదు. పెదవుల దగ్గర కాఫీ పొగలుకక్కుతున్నా అతని కళ్ళు మాత్రం ఇంకా ఆ ఫోటోనే అంటిపెట్టుకుని వున్నాయి. భాగీ ఇప్పుడు అణియన్ను చూస్తే? పెళ్ళయిన తరువాత అతని ప్రసక్తి రాకుండా వాళ్ళిద్దరూ చాలా జాగ్రత్తపడ్డారు. ఎప్పటికైనా వాళ్ళిద్దరి మధ్యా అణియన్ మాట దొర్లుతుందనుకోలేదు.

చిన్నతనంలో అణియన్ అంటే భాగీకి చాలా యిష్టం.

> పడగ్గదిలోని రేడియోలోంచి వేణుగాన మొకటి మంద్రంగా తేలివచ్చి గాలిలో కలుస్తోంది. రాజెట్టన్‌కది వినిపిస్తోంది. ''భాగీ నిద్రపోయి వుండదు. తనను పిలవనా, మానవా?'' అని ఆలోచిస్తున్నాడతను. మళ్ళీ అతను అణియన్ కేసి చూశాడు. ఎలాంటి మార్పూ లేదు. పెదవుల దగ్గర కాఫీ పొగలుకక్కుతున్నా అతని కళ్ళు మాత్రం ఇంకా ఆ ఫోటోనే అంటిపెట్టుకుని వున్నాయి. భాగీ ఇప్పుడు అణియన్‌ను చూస్తే?

ఎప్పుడూ అతనితో పరాచికాలాడుతుండేది, అతణ్ణి రకరకాల మారుపేర్లతో పిలిచి ఏడిపించేది కూడా. వేసవి సెలవులంతా వల్లయమ్మమన్ ఇంట్లోనే వాళ్ళిద్దరూ గడిపేసేవాళ్ళు. వల్లయమ్మమన్ ధనికుడు. బొంబాయిలో ఏదో పెద్ద కంపెనీలో ఆఫీసరుగా పనిచేసేవాడు. ఆ రోజుల్లో వల్లయమ్మమన్, భాగీ తోసహా ఆ వీధి వీధంతా అణియన్‌ను బాగా ఇష్టపడేవాళ్ళు.

రాత్రిళ్ళు అణియన్ వరండాలో కూచుని 'కథలు చెప్పేవాడు. భాగీ ఒళ్ళంతా చెవులు చేసుకుని ఆ కథల్ని వినేది. ఆమె చక్కగా పాడగలదు. రాజెట్టన్ వాళ్ళతో కలవబోతే అది వాళ్ళిద్దరికీ ఇష్టం వుండేది కాదు. ఆ మాటను అణియన్ ఎప్పుడూ పైకనలేదు. కానీ భాగీ మాత్రం ఊరకుండేది కాదు. ఎప్పుడూ సణుగుతుండేది. "అబ్బ, ఈ రాజెట్టన్ కాస్త దూరంగా కూర్చోకూడదా?!" అంటుండేది. ఒకసారి రాజెట్టన్ వల్లయమ్మమన్ మాటలు చాటుగా వుండి విన్నాడు. "అణియన్ కత్తిలాంటి కుర్రాడు, చక్కగా చదువుకుని పైకి రాగలడు. మా భాగీరథికి వాడే మంచి జోడు" అంటున్నాడతను. ఆ తరువాత రాజెట్టన్ భాగీకి దూరంగా వుండడానికే ప్రయత్నించేవాడు. కానీ రిబ్బన్‌తో కట్టిన ఆమె కురుల పరిమళం, బుగ్గ మీద ఎర్రటి మొటిమా అతణ్ణి కట్టిపడేసేవి. రోజురోజుకూ ఆమె అందం ద్విగుణీకృతమవుతోంది. కానీ ఆమె అణియన్ కోసమే పుట్టింది. అది తలచుకుంటే రాజెట్టన్ కోపంతో రగిలిపోయేవాడు. కానీ ఆ కోపం ఎవరిమీదో అతనికే స్పష్టంగా తెలిసేది కాదు.

రాజెట్టన్ హైస్కూలు చదువు పూర్తిచేశాడు. అణియన్ స్కూల్ ఫస్ట్ వొచ్చాడు. రాజెట్టన్ ఎలాగోలా గట్టెక్కాడు. ఇద్దర్నీ పై చదువులకు పంపే స్థోమత వాళ్ళమ్మకు లేదు. ఎవరికైనా ఒక్కరికి చదువు చెప్పించమని కోరుతూ ఆమె వల్లయమ్మమన్‌కు ఉత్తరం రాసింది. "సరే, అణియన్‌నే చదివిస్తాను, వాడికే మంచి మార్కులొస్తాయి" అంది అమ్మ. వల్లయమ్మమన్ కూడా ఆమె మాటకు సరేనన్నాడు. రాజెట్టన్ అది భరించలేకపోయాడు. అణియన్ మెట్టు మెట్టు ఎదుగుతూ జీవితంలో పైకొస్తూవుంటే తాను చేతులు కట్టుకుని చూస్తూండాలన్నమాట. అణియన్ ఆఫీసర్ అవుతాడు, భాగీని పెళ్ళి చేసుకుంటాడు. తాను మాత్రం పొలాల్లో మట్టిలో, పేడలో దొర్లుతూ ఈ మగ్గిపోయిన పెంకుటింట్లో బతుకు వెళ్ళదీస్తాడు. "సరే, నన్ను చదివించకపోతే, నేను ఇల్లొదిలిపెట్టి ఎటైనా వెళ్ళిపోతాను" అంటూ రాజెట్టన్ బెదిరించాడు. "ఇక మీ కెవ్వరికీ కనిపించనే కనిపించను అన్నాడతను వెక్కిళ్ళ మధ్య. చదువును వొదులుకోవడానికి అణియన్ కూడా సిద్ధంగా లేడు. "చూడూ, నేను నీ కన్నా పెద్దవాణ్ణి కదా" రాజెట్టన్, అణియన్ను అడిగాడు. అణియన్ మౌనంగా వుండిపోయాడు. "నువ్వు చిన్నవాడివి, నువ్వెప్పుడైనా చదూకోవచ్చు. నువ్వేమైనా ముసలివాడివా?" రాజెట్టన్ గొణుగుతూనే వున్నాడు. ఒక రోజు రోజంతా అతను తిండి తినలేదు, నిద్ర పోలేదు. పెరట్లో పొగడ చెట్టు కింద కదలకుండా మెదలకుండా అలాగే వెక్కుతూ కూర్చుండిపోయాడు. ఉన్నట్టుండి ఊహించని విధంగా అణియన్ "రాజెట్టన్‌నే పై చదువులకి పంపండి" అన్నాడు. అలా అంటున్నపుడు అతని కళ్ళవెంట కన్నీళ్ళు ధారలు కట్టాయి. అణియన్ కన్నీళ్ళను గమనించనట్టే వుండిపోయాడు రాజెట్టన్. అక్కడితో అతని జీవితం మలుపు తిరిగింది.

xxx

అందమైన ఆ డ్రాయింగ్ గది మధ్య ఎవరిదో మురికి చేతి తాలూకు మరకలా వున్నాడు తాను. అణియన్ కలల్లో ఇల్లంటే చాలా చిన్నదిగా వుంటుంది. అందులో కార్పెట్లుండవు, పెయింటింగ్‌లుండవు, గ్లాస్ టేబుల్స్ వుండవు. కనీసం గోడ గడియారం కూడా వుండదు. ఏమున్నా లేకున్నా అతని కలల్లో మాత్రం ఓ అందమైన అమ్మాయి గులాబీరంగు పాదాలు ఇల్లంతా తిరుగుతున్నట్టే వుంటుంది. రాజెట్టన్ బాగా చదువుకున్నాడు.

కాలేజీ సెలవుల్లో ఒకసారి రాజెట్టన్ ఇంటికి వచ్చాడు. అతను ఆసాంతం మారిపోయాడు. సొగసైన బట్టలు ధరించాడు. అతని మాటల్లో ఎక్కడా తొట్రుపాటు లేదు. సిటీ గురించి, కాలేజీ గురించి, హాస్టల్ జీవితం గురించి అతను కథలు కథలుగా చెప్పాడు.

చిలుకగా మారిపోయిన రాణిగారి కథలంటే భాగీకి మొహం మొత్తింది. ఆమె కూడా పెద్దదైంది. అణియన్ కథలు ఆమెకు ఆసక్తి కలిగించడం లేదు. "చూశావా, రాజెట్టన్ ఇచ్చాడివి" అంటూ ఆమె పూసలదండలు, జడ క్లిప్పులూ చూపెట్టింది. సెలవులయ్యాక రాజెట్టన్ మళ్ళీ కాలేజీకి వెళ్ళిపోయాడు. అణియన్ వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఆ చోటిని శాశ్వతంగా వదిలి ఎటైనా వెళ్ళిపోవాలనిపించేదతనికి. ఓ చిన్న ఉద్యోగం దొరికితే బావుణ్ణనుకున్నాడు. న్యూస్‌పేపర్ల కోసం అతను రోజూ మూడు కిలోమీటర్లు నడిచివెళ్ళేవాడు. దొంగచాటుగా అడ్వర్టైజ్‌మెంట్లని నోట్ చేసుకుని అప్లికేషన్లు పంపేవాడు. ఒక ఒంటరి భావన ముప్పిరిగొంది, తెలియని కోపమేదో అతణ్ణి చుట్టుముట్టింది. క్రమక్రమంగా భాగీ తనకు దూరమౌతున్న తీరు అణియన్‌ను కలవరపెట్టింది. ఎప్పుడో ఒకసారి రాజెట్టన్ తల్లికి ఉత్తరం రాసేవాడు. కానీ భాగీ, వల్లయమ్మమన్‌లకు మాత్రం రాజెట్టన్ నుంచి క్రమం తప్పకుండా ఉత్తరాలు అందేవి. ఓర్చుకోలేక ఒకసారి అణియన్, రాజెట్టన్ మీద విరుచుకుపడ్డాడు. రాజెట్టన్ వంకరగా నవ్వుతూ "నేనేం చేశాను నిన్ను?" అన్నాడు.

"ఇప్పటిదాకా చేసింది చాలు, నువ్విలా చేసుండాల్సింది కాదు" కోపం పట్టలేక అరిచాడు అణియన్. "సరేలే, వెళ్ళు వెళ్ళు, వల్లయమ్మమన్ తన ముద్దుల కూతుర్ని నీకిచ్చి కట్టబెట్టాలని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నాడు" అన్నాడు వ్యంగ్యంగా రాజెట్టన్. దాంతో చాచి లెంపకాయ కొట్టినట్టయ్యింది అణియన్‌కు. అలాంటి రోజు మళ్ళీ రాకూడదు. లాభం లేదు, అంతా భాగీకి చెప్పెయ్యాలని నిర్ణయించుకున్నాడు అణియన్. ఒక రోజు మధ్యాహ్నం అతను భాగీ గదిలో అడుగుపెట్టాడు. భాగీ వాలుకుర్చీలో నిద్రపోతోంది. అతను ఒక క్షణం తలుపు దగ్గర ఆగాడు. ఆమె చిన్నపిల్లేమీ కాదు, కథలింక ఆమెను ఆకర్షించలేవు. అతనికేదో ఉద్వేగంగా వుంది. నిద్రపోతున్న ఆ అమ్మాయిని చేతుల్లోకి ఎత్తుకోవాలనిపించింది. కానీ అతనికి చాలా విషయాలు గుర్తొచ్చాయి... రాజెట్టన్... అమ్మ... వల్లయమ్మమన్... అతని ధైర్యమంతా నీరుగారిపోయింది. అతని ఉద్వేగం చల్లారింది. ఒక్కసారి ఆమె చెక్కిట తన పెదవులనద్దితే ఆమె మేలుకుంటుందా? అతనికి చెమటలు పట్టాయి. రాజెట్టన్ అనుకున్నవన్నీ సాధించాడు. అగ్నిసాక్షిగా భాగీ రాజెట్టన్ అర్ధాంగి అయింది. అణియన్ మౌన ప్రేక్షకునిలా చూస్తున్నాడు. వల్లయమ్మమన్ రాజెట్టన్ కోసం ఒక మంచి ఉద్యోగం కూడా ఏర్పాటుచేశాడు. పెళ్ళిలో అతిథులందరూ నిద్రలో వుండగా, అణియన్ వెళ్ళిపోయాడు. ఎవరితోనూ

మిగతా 13వ పేజీలో





37

